ప్రతి ఓటరుకు స్లిప్పులు అందించాలి

డీఏవో వినోద్‌కుమార్

బచ్చన్నపేట : ఓటరు స్లిప్పులు పంపిణీ చేస్తున్న డీఏవో

బచ్చన్నపేట/స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 25 : మండలంలోని అన్ని గ్రామాల్లో ఓటరు జాబితాలో పేరు ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటరు స్లిప్పులు అందజేయాలని జిల్లా వ్యవసాయాధికారి, మండల ప్రత్యేకాధికారి వినోద్‌కుమార్, తహసీల్దార్ విశాలాక్షి సూచించారు. ఇందులో భాగంగా మొదటి రోజు గురువారం మండలంలోని చిన్నరామన్‌చర్లలో ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ముందుగా పంచాయతీ కార్యాలయంలో ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బుర్ర బానుచందర్, బీఎల్‌వో శ్యామల, మంగ, అంగన్‌వాడీ టీచర్లు, నాయకులు మంత్రి అయిలుమల్లయ్య, గుర్రాల నర్సిరెడ్డి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. అలాగే, స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని పలు గ్రామాల్లో ఓటరు స్లిప్పుల పంపిణీని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(భూ సేకరణ) వల్లెం సుహాసిని ప్రారంభించారు. కొత్తపల్లి, తాటికొండ గ్రామాల్లో తహసీల్దార్ డీ వెంకటేశ్వర్లుతో కలిసి స్లిప్పులను పంపిణీ చేశారు. తహసీల్దార్ రవీందర్, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్‌ను కలిసిన తమ్మడపల్లి(జి) విద్యార్థులు

గవర్నర్ రాధాకృష్ణన్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న విద్యార్థులు

జఫర్‌గఢ్, ఏప్రిల్ 25 : మండలంలోని తమ్మడపల్లి(జి) ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం రాష్ట్ర గవర్నర్‌ను కలిశారు. హైదరాబాద్ సోమాజిగూడలోని సంస్కృతి ఆడిటోరియంలో బీసీ స్టడీ సెంటర్ ఇన్స్పైర్ 2024 ద్వారా సివిల్ సర్వీస్‌లో ఉత్తీర్ణులైన అభ్యర్థులను అభినందించి, శుభాకాంక్షలు తెలిపేందుకు కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్యఅతిథిగా గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. కార్యక్రమంలో గవర్నర్‌ను స్వాగతించేందుకు రాష్ట్ర విద్యాశాఖ తమ్మడపల్లి(జి) పాఠశాల విద్యార్థులతో పుష్పగుచ్ఛం అందించారు. జనగామ జిల్లాలోని మారుమూల గ్రామమైన తమ్మడపల్లి(జి) ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు గవర్నర్‌ను కలిసేలా చేసిన సోషల్ ఉపాధ్యాయుడు విష్ణుమూర్తిని ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు అభినందించారు.

'ఆర్‌ఎంపీలపై ఆంక్షలు ఎత్తివేయాలి'

సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

పాలకుర్తి, ఏప్రిల్ 25: ఆర్‌ఎంపీలపై ఆంక్షలు ఎత్తివేయాలని తెలంగాణ ఆర్‌ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పసునూరి సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల కేంద్రంలో లొంకా మల్లేశం అధ్యక్షతన నిర్వహించిన అసోసియేషన్ సమావేశంలో సత్యనారాయణ మాట్లాడారు. 30 ఏళ్లుగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్న తమను గత ప్రభుత్వం గుర్తించి 428 జీవో జారీ చేసిందన్నారు. అందులో భాగంగా ప్రతి గ్రామీణ వైద్యుడు పది నెలలు ఏరియా హాస్పిటల్‌లో శిక్షణ పొందినట్లు తెలిపారు. అయితే, కొద్ది రోజులుగా అధికారులు ఆర్‌ఎంపీలపై దాడులు, ఎంక్వయిరీలు చేయడం సరికాదన్నారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెండోట వెంకటచారి, మండల ప్రధాన కార్యదర్శి నాగన్న, మండల ఉపాధ్యక్షుడు పీ సుధాకర్, పీ సోమేశ్వర్, రాజశేఖర్, రాములు, హరికృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా గంగాదేవి విగ్రహ ప్రతిష్ఠ

పూజల్లో పాల్గొన్న మహిళలు

రఘునాథపల్లి, ఏప్రిల్ 25 : మండలంలోని వెల్దిలో గంగాదేవి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం బిందెలతో నీరుతెచ్చి గంగాదేవికి జలాభిషేకం చేసి, గంపలో బోనాలతో మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో రాపాక వెంకటయ్య, నక్కల ఆశయ్య, ఎలబోయిన ఐలయ్య, రాపాక శ్రీనివాస్, జక్కుల శ్రీనివాస్, నక్కల ఉపేందర్, రాజు, యాదగిరి, శివ, అశోక్, మహేందర్, గణేశ్, అర్చకుడు బర్మా రాము పాల్గొన్నారు.

నేడు జీడికల్ ఆలయ హుండీల లెక్కింపు

లింగాలఘనపురం, ఏప్రిల్ 25 : మండలంలోని జీడికల్ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఈ నెల 26న(నేడు) హుండీల లెక్కింపు చేడుతున్నట్లు ఈవో వంశీ తెలిపారు. కార్తీక మాసంలో జాతర జరిగిన సందర్భంలో నెల రోజుల తర్వాత హుండీలను లెక్కించినట్లు పేర్కొన్నారు. మళ్లీ శుక్రవారం లెక్కించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన వివరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

బిజినెస్ ఆఫర్

★స్త్రీ/పు అవకాశం తక్కువ పెట్టుబడితో 25 రకాల వెజ్-నాన్ వెజ్ పచ్చళ్ళు షాపుని మీ ఏరియాలో స్థాపించి నెలకు 30 వేలు ఆపైన ఆదాయం పొందండి. సెల్: 8143909459.

NTW-323248

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

పల్లె దవాఖాన నిర్మాణ పనులు పూర్తి చేయాలి

- కలెక్టర్ రిజ్వాన్ బాషా
- అధికారులతో సమీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 25 : జిల్లాలోని పల్లె దవాఖానల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో పల్లె దవాఖానల నిర్మాణ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 77 గ్రామీణ వైద్యశాలల(పల్లె దవాఖాన)ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇందులో 8దవాఖానల నిర్మాణం పూర్తి కావడంతో ఇంజినీరింగ్ అధికారులు వైద్యారోగ్యశాఖకు భవనాలను అప్పగించాలని ఆదేశించారు. అలాగే, 15వ ఫైనాన్స్ కింద మంజూరైన ఆరు సబ్ సెంటర్ల నిర్మాణ పనులను కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. మరో తొమ్మిది పీహెచ్‌సీలకు మరమ్మతు పనులు చేపట్టాలని సూచించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ హరీశ్‌రాజ్, పీఆర్ ఈఈ చంద్రశేఖర్, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు డాక్టర్ సుధీర్, డాక్టర్ శ్రీదేవి పాల్గొన్నారు.

రిజర్వాయర్ నిర్మాణానికి ఇసుక సేకరించాలి..

దేవాదుల ఎత్తిపోతల పథకంలో భాగంగా జిల్లాలోని పాలకుర్తిలో నిర్మిస్తున్న రిజర్వాయర్ పనులకు దేవరుప్పుల మండలంలోని గొల్లపల్లి చెక్ డ్యామ్ నుంచి ఇసుక సేకరించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నీటి పారుదల, మైన్స్, భూగర్భ జలవనరులు, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరాల శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుకను తరలించే టిప్పర్లకు ముందు భాగంలో బ్యానర్లు కట్టించి, జీపీఎస్ ఏర్పాటు చేసి లైసెన్స్ కాపీ అందజేయాలని ఆదేశించారు. ఇసుక రవాణా వివరాలను పంచాయతీ, తహసీల్దార్ కార్యాలయం నోటీసు బోర్డులో ప్రదర్శించాలని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి పంచాయతీ అధికారి అనిల్‌కుమార్, జనగామ డివిజన్ నీటిపారుదల అధికారి ప్రవీణ్, ఏడీ మైన్స్ విజయ్‌కుమార్, ఏడీ గ్రౌండ్ వాటర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ

పట్టణ కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఏరియాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఐదు పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో దేవరాయి కొమురయ్య పాల్గొన్నారు.

ఇసుక తరలింపుపై స్థానికుల వ్యతిరేకత

దేవరుప్పుల, ఏప్రిల్ 25 : చెన్నూరు రిజర్వాయర్‌కు మండలంలోని రాంభోజీగూడెం చెక్‌డ్యాం నుంచి ఇసుక తరలింపునకు ఇప్పటికే అనుమతులు ఇవ్వగా, పాలకుర్తి రిజర్వాయర్‌కు గొల్లపల్లి చెక్‌డ్యాం నుంచి తరలించాలని నిర్ణయించడాన్ని స్థానిక రైతులు, ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. భారీగా ఇసుక తరలిస్తే స్థానికంగా భూగర్భ జలాలు పడిపోతాయని, తమ భూములు ఎడారులవుతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఇసుకను మండలంలోని అవసరాలకే వాడాలని కోరారు. ఈ చెక్‌డ్యాంల వల్లనే వాగు పరివాహక ప్రాంతంలో వ్యవసాయం సాగుతోందని తెలిపారు. ఇసుకను తరలిస్తే రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

జఫర్‌గఢ్ శివారు లోని పోలీస్ చెక్ పోస్ట్ ను తనిఖీ చేస్తున్న డీసీపీ సీతారామ్

పోలీస్ చెక్ పోస్ట్ తనిఖీ

జఫర్‌గఢ్, ఏప్రిల్ 25 : ఎన్నికల నేపథ్యంలో జఫర్‌గఢ్ శివారు నల్లబండ వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్ట్‌ను జనగామ డీసీపీ సీతారాం గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వర్తిస్తున్న అధికారులతో పాటు రికార్డులను పరిశీలించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించవద్దన్నారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దేవరుప్పులలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

మలేరియా దినోత్సవ ర్యాలీ

దేవరుప్పుల, ఏప్రిల్ 25 : ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. మండల వైద్యాధికారి రవితేజ నేతృత్వంలో మలేరియాపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యులు వెంకటలక్ష్మి, సూపర్‌వైజర్ భాగ్యమ్మ, ఎల్‌టీ శ్రీనాథ్, ఏఎన్‌ఎం వసంత, ఆశకార్యకర్తలు జ్యోతి, లక్ష్మి, అనిత, పుష్ప, రమణమ్మ పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే కడియం

పెద్దమ్మతల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 25 : మండలంలోని ఇప్పగూడెంలో పెద్దమ్మతల్లి, ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు ఈ నెల 22 నుంచి ప్రారంభం కాగా చివరి రోజు గురువారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి దర్శించుకున్నారు. కార్యక్రమంలో బెలిదె వెంకన్న, శిరీష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి, బూర్ల శంకర్, నెలమంచి అజయ్‌రెడ్డి, తోట వెంకన్న, మంద రాజు, పల్లె రవి, ఇప్పగూడెం, చాగల్లు విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ చైర్మన్ పిట్టల శ్రీనివాస్, పరుశరాములు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 25 : మండల సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఉమాదేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు ఈ సమావేశం జరుగనున్నట్లు తెలిపారు. సమావేశానికి ఎంపీటీసీలు, గ్రామాల ప్రత్యేక అధికారులతోపాటు వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

బాలికపై లైంగికదాడి చేసిన యువకుడిపై కేసు

రఘునాథపల్లి ఏప్రిల్ 25 : బాలికపై లైంగిక దాడికి పాల్పడిన ఓ యువకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై దూదిమెట్ల నరేశ్ తెలిపారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికపై అదే గ్రామానికి చెందిన యువకుడు లైంగికదాడి చేశాడు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్

'మతోన్మాద బీజేపీని ఓడించాలి'

పాలకుర్తి, ఏప్రిల్ 25 : దేశంలో బీజేపీ ప్రమాదకరంగా మారిందని, మతోన్మాద పార్టీని ఓడించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేశ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డితో కలిసి అబ్బాస్ మాట్లాడారు. కార్మిక వర్గానికి, ప్రజలకు బీజేపీ మోసపూరిత వాగ్దానాలు చేస్తోందన్నారు. మతోన్మాద కార్పొరేట్ బీజేపీని ఓడించి దేశాన్ని రక్షించాలని కోరారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, రాపర్తి సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, పొదల నాగరాజు, ఎండి షబానా, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, గంగాపురం మహేందర్, సాధం రమేశ్, నాయకులు గుండబోయిన రాజు, సోమ అశోక్‌బాబు, సోమసత్యం, గోసాంగి శంకరయ్య, కాసాని పుల్లయ్య, నర్సమ్మ, లక్ష్మి, కలమ్మ, ముసుకు ఇంద్రారెడ్డి, తోటరాజు, కర్ణాకర్, పాల్గొన్నారు.

పోలింగ్ సెంటర్ల పరిశీలన

జఫర్‌గఢ్‌లోని పోలింగ్ సెంటర్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో

జఫర్‌గఢ్, ఏప్రిల్ 25 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పోలింగ్ సెంటర్లను స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవో డీఎస్ వెంకన్న గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని జఫర్‌గఢ్, తిమ్మంపేట, ఉప్పుగల్లు శివారు మాసిరెడ్డిగూడెం గ్రామాల్లోని పోలింగ్ సెంటర్లలో విద్యుత్, తాగునీరు, ఇతర వసతులను పరిశీలించారు. అనంతరం జఫర్‌గఢ్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించి, అందరికీ ఓటరు స్లిప్పులను పంపిణీ చేయాలని ఆదేశించారు. తహసీల్దార్ ఆంజనేయులు, ఆర్ఐ అనిల్‌బాబు, ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నేడు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

ధ్వజస్తంభానికి జలాభిషేకం చేస్తున్న మహిళలు

దేవరుప్పుల, ఏప్రిల్ 25 : దేవరుప్పులలో మల్లికార్జునస్వామి(ఉప్పుల మల్లన్న) జాతర నేపథ్యం లో శుక్రవారం నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించనున్నారు. గురువారం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం రాత్రి కల్యాణ మహోత్సవం జరుగుతుందని ఆలయ అర్చకుడు పెద్దాపురం వెంకటేశ్వరశర్మ తెలిపారు.

వివాహేతర సంబంధంతో ఇద్దరు ఆత్మహత్య

బచ్చన్నపేట, ఏప్రిల్ 25 : వివాహేతర సంబంధంతో ఇద్దరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన యాదాద్రి జిల్లా రాజపేట మండల కేంద్రంలో గురువారం రాత్రి జరిగింది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని గోపాల్‌నగర్‌కు చెందిన పస్తం కనుకలక్ష్మితో రాజపేట మండల కేంద్రానికి చెందిన చింతల పూలేందర్‌తో కొన్నేళ్లుగా అక్రమ సంబంధం కొనసాగుతుంది. గతంలో పెద్ద మనుషుల సమక్షంలో పలుమార్లు పంచాయతీలు జరిగాయి. ఎటువంటి తప్పులు చేయమని ఇద్దరు చెప్పారు. ఈ నేపథ్యంలో బుధవారం చేర్యాలలో పూలేందర్ భార్య కొండమ్మ, కనుకలక్ష్మి మధ్య గొడవ జరిగింది. అక్కడి నుంచి పూలేందర్, కనుకలక్ష్మి రాజపేటకు వచ్చారు. ఇక బయట సమాజంలో బతకలేమని నిర్ణయించుకుని కొండమ్మ భయటకు పోగానే రాత్రి 7 గంటల సమయంలో చీరతో ఇద్దరూ ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఆలేరు దవాఖానకు పంపించారు. రాజపేట పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

డిప్లొమా కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 25: ఒడిశా రాష్ట్రంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ డిప్లొమా కోర్సుకు వరంగల్ జిల్లాలోని యువత నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వరంగల్ చేనేత, జౌళిశాఖ సహాయ సంచాలకుడు జి.రాఘవరావు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభ్యర్థులకు 9సీట్లు కేటాయించారని, ఇందులో ఒక సీటును ఈడబ్ల్యూఎస్ కేటగిరీకి రిజర్వ్ చేశారన్నారు. పదో తరగతి లేదా తత్సమానమైన పరీక్షల్లో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఆసక్తిగలవారు The Principal SPKM Indian institute of Handloo m Technology Veenkatagiri-524132 చిరునామాకు జూన్ 10లోగా దరఖాస్తు పంపాలని సూచించారు.

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఆర్‌డీవో మొగులప్ప

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

పాలకుర్తి రూరల్, ఏప్రిల్ 25 : కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించాలని డీఆర్‌డీవో మొగులప్ప సూచించారు. గురువారం మండలంలోని అయ్యంగారిపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. రైతుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉంటే వెంటనే సమాచారం అందించాలన్నారు. తరుగు పేరుతో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏపీఎం నరేందర్ పాల్గొన్నారు.

'దళారులకు అమ్మి మోసపోవద్దు'

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 25 : కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి రైతులు మోసపోవద్దని ఏపీఎం కుమారస్వామి కోరారు. మండలంలో ఐకేపీ ద్వారా ఏడు, ఓడీసీఎంఎస్ ద్వారా ఒకటి మొత్తం 8 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు నాణ్యతగల ధాన్యాన్ని తీసుకొస్తే రెండు రోజుల్లో కాంట పెట్టనున్నట్లు పేర్కొన్నారు. వచ్చే నెల 15 వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు.

నేడు వాహనాల వేలం

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 25 : పలు కేసుల్లో పట్టుబడిన ఒక ఆటో, ఒక టీవీఎస్ ఎక్సెల్, నాలుగు హీరోహోండా ద్విచక్రవాహనాలను జనగామ పట్టణ కేంద్రంలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10గంటలకు వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ ఎస్సై సీహెచ్ జనార్దన్ గురువారం తెలిపారు. ఆసక్తిగలవారు కార్యాలయంలో డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు.

ఘనంగా ముగిసిన దుర్గామాత ఉత్సవాలు

తరిగొప్పుల, ఏప్రిల్ 25 : తరిగొప్పుల మండల కేంద్రంలో ఐదు రోజులుగా జరుగుతున్న దుర్గామాత ఉత్సవాలు గురువారం వనభోజనాలతో ముగిశాయి. బుధవారం రాత్రి దుర్గమ్మకు ఊరంతా కలిసి డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలతో బోనాలు సమర్పించారు. రాత్రి నుంచి తెల్లవారు జాము వరకు దుర్గామాత కల్యాణం కథను వినిపించారు. గురువారం ప్రజలు వనభోజనాలకు వెళ్లారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు అర్జుల మధుసూదన్‌రెడ్డి, నాయకులు చెన్నూరి ప్రమీల, భూక్యా జూంలాల్‌నాయక్, పింగిళి జగన్‌మోహన్‌రెడ్డి, చిలువేరు లింగం, దామెర ప్రభుదాసు, భూస యాదయ్య, అంకం రాజారాం, సుంకరి యాదగిరి, ఎడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, కొయ్యడ శ్రీకాంత్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, శ్రావన్‌రెడ్డి, రాకేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

శశికాంత్‌రెడ్డి మృతికి సంతాపం

శశికాంత్‌రెడ్డి(ఫైల్)

బచ్చన్నపేట, ఏప్రిల్ 25 : బచ్చన్నపేటకు చెందిన నర్రా శశికాంత్‌రెడ్డి(40) అకాల మృతికి గ్రామస్తులు సంతాపం ప్రకటించారు. గ్రామానికి చెందిన దొర నర్ర సోమేశ్వర్‌రెడ్డి రెండో కుమారుడు అయిన శశికాంత్‌రెడ్డి స్థానికంగా అందరితో కలిసిమెలిసి ఉంటూ మంచి పేరు తెచ్చుకున్నారు. ఆయన మృతిపై ఎంపీటీసీలు నల్లగోని పుష్పాబాలకిషన్‌గౌడ్, అల్వాల రాధ, ఎల్లయ్య, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, బీఆర్‌ఎస్ నేత కొండి వెంకట్‌రెడ్డి, బీజేపీ నేతలు కూరెల్ల వెంకట్‌రెడ్డి, చిమ్ముల నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, నరేందర్, షబ్బీర్, జావీద్, ఉపేందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, యుగందర్, మల్లయ్య తదితరులు సంతాపం తెలిపారు. అశ్రునయనాల మధ్య గురువారం అంత్యక్రియలు నిర్వహించారు.

కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధిగా ఆంజనేయులు

ఆంజనేయులుగౌడ్

నర్మెట, ఏప్రిల్ 25 : కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధిగా వెల్దండ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు బైరగోని ఆంజనేయులుగౌడ్‌ను నియమిస్తూ డీసీసీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి నియామకపు పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అంజనేయులుగౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మృతుడి కుటుంబానికి పరామర్శ

రఘునాథపల్లి, ఏప్రిల్ 25 : మండలంలోని కోమాల్లలో భవన నిర్మాణ కార్మికుడు వల్లాల వెంకటయ్య (90) అనారోగ్యంతో గురువారం మృతిచెందగా బాధిత కుటుంబాన్ని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాసమల్ల కొంరయ్య పరామర్శించారు. కార్మికులు వెంకటయ్య మృతదేహంపై పూల మాలలు వేసి నివాళులర్పించారు. సంఘం గ్రామ అధ్యక్షుడు నర్ర అనిల్, కార్యదర్శి బందమహేందర్, నాయకులు బొల్లపల్లి ఎల్లయ్య, కనుకయ్య, వెంకటస్వామి, నర్సయ్య, బొల్లపల్లి యాదగిరి, బాస్కుల బాబు, నల్లా యాకూబ్, కార్మికులు, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్ రోడ్ షోకు తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు

జనగామ రూరల్ : పసరమడ్ల నుంచి భువనగిరికి తరలుతున్న నాయకులు

జనగామ చౌరస్తా/ బచ్చన్నపేట/జనగామ రూరల్, ఏప్రిల్ 25 : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం రాత్రి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశం విజయాన్ని కాంక్షిస్తూ ఆ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన రోడ్ షోకు జనగామ పట్టణ బీఆర్‌ఎస్ శ్రేణులు ప్రత్యేక వాహనాల్లో భారీగా తరలివెళ్లారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునాలింగయ్య, వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేశ్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు చెంచారపు పల్లవి ఆధ్వర్యంలో పలువురు కౌన్సిలర్లతోపాటు 30వార్డుల అధ్యక్ష, కార్యదర్శులు, మహిళా, యూత్ విభాగం నాయకులు అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా బయలుదేరి వెళ్లారు. అలాగే, బచ్చన్నపేట మండలం నుంచి కూడా వేలాదిగా కార్యకర్తలు, నాయకులు తరలివెళ్లారు. వారిలో రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు దూడల కనకయ్యగౌడ్, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీశ్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు చల్లా శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కోనేటి స్వామి, ముశిని రాజుగౌడ్, మల్లవరం రమేశ్‌రెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, సిద్దిరాంరెడ్డి, కొండి వెంకట్‌రెడ్డి, బొమ్మెన ఆంజనేయులుగౌడ్, నరేందర్, షబ్బీర్, సిద్ధారెడ్డి, వినయ్, శశిధర్‌రెడ్డి, రమేశ్, తిరుపతిరెడ్డి, ఆజాం, కిష్టయ్య, ఫిరోజ్, సిద్ధార్థ్, అనిల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, కనకయ్య, మల్లేశం, శ్రీధర్, శ్రీనివాస్, అయిలయ్య, హరిప్రసాద్, శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, కాంసాని మహేందర్‌రెడ్డి ఉన్నారు. అలాగే, భువనగిరి రోడ్‌షోకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు జనగామ మండలంలోని గ్రామాల నుంచి భారీగా కార్యకర్తలు తరలివెళ్లారు.

కార్యక్రమంలో ఎంపీపీ మేకల కళింగరాజు, మార్కెట్ మాజీ చైర్మన్ బాల్దె సిద్దిలింగం, పార్టీ మండల అధ్యక్షుడు బైరగోని యాదగిరిగౌడ్, రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు బూరెడ్డి ప్రమోద్‌రెడ్డి, మండల కార్యదర్శులు ఎడ్ల శ్రీనివాస్, నిమ్మల స్వామి పాల్గొన్నారు.

తొర్రూరు మీటింగ్‌కు తరలిన నాయకులు

కొడకండ్ల/దేవరుప్పుల, ఏప్రిల్ 25 : తొర్రూరులో జరిగిన పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశానికి కొడకండ్ల మండల బీఆర్‌ఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొనే ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి కార్యకర్తలు తరలివెళ్లారు. పార్టీ మండల అధ్యక్షుడు సిందె రామోజీ, యూత్ మండల అధ్యక్షుడు దేశగాని సతీశ్, కప్పల శ్రీనివాస్, ముత్యం మధు, నూనెముంతల పూర్ణచందర్, కప్పల రాజాలు, చిత్తలూరి వెంకటయ్య పాల్గొన్నారు. అలాగే, దేవరుప్పుల మండలం నుంచి భారీగా బీఆర్‌ఎస్ శ్రేణులు కదిలారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, మండల నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, బస్వ మల్లేశ్, కొల్లూరు సోమయ్య, కారుపోతుల భిక్షపతి, జోగు సోమనర్సయ్య, చింత రవి, కృష్ణమూర్తి, జోగేశ్వర్, వంగ అర్జున్, మల్లికార్జున్, మేడ వెంకట్, మల్లారెడ్డి, కాడబోయిన యాదగిరి, గడ్డం రాజు, చింత సోమయ్య, నర్సింహాస్వామి పాల్గొన్నారు.

దేవరుప్పుల నుంచి తొర్రూరు సభకు తరలుతున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

కొడకండ్ల : తొర్రూరు సభకు వెళ్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

జనగామ ఒకటో వార్డు నుంచి బయలుదేరిన నాయకులు

బచ్చన్నపేట నుంచి భువనగిరికి తరలుతున్న శ్రేణులు